మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక



మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక

# జననసురక్ష బీమా పథకాల మీద అవగాహన సదస్సు...

- హాజరైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్.
- సైబర్ మోసాలు..రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 30 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:** ఆర్థిక సేవల శాఖ (డియఫ్ఎస్) మార్గదర్శకాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం గ్రామంలో జిల్లా లీడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున జననసురక్ష బీమా పథకాల మీద అవగాహన సదస్సు నిర్వహించబడింది. కార్యక్రమానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ మాట్లాడుతూ పథకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడమే కాకుండా , ప్రధాన మంత్రి జనధన్ యోజన ఖాతాలను తెరవడం , ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన , అటల్ పెన్షన్ యోజనలో నమోదు ప్రక్రియలపై దృష్టి సారించారు. అలాగే ప్రస్తుత ఖాతాల రీ-కేవైసీ



ప్రాముఖ్యత , సైబర్ మోసాల నుంచి రక్షణపై అవగాహన కల్పించారు. బీసిలు , సీఎస్పి లు , సిఎఫ్ఎల్ , సిబ్బంది బ్యాంకు సిబ్బంది సహకారంతో వేర్వేరు కౌంటర్ల ద్వారా బీమా పథకాల నమోదు నిర్వహించబడింది. ఆర్బిఐ అధికారులు శిబిర నిర్వహణ ను పర్యవేక్షించి,ప్రజలతో ముఖా ముఖిగా మాట్లాడి ఆ ప్రాంతంలో బ్యాంకింగ్ సౌకర్యాల లభ్యతపై ఆరా తీశారు. ఈ కార్యక్రమానికి ఆర్.బి.ఐ జనరల్ మేనేజర్ సుప్రభాత , ఏజీఎం లక్ష్మి శ్రావ్య , తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జీఎం (యఫ్ఐ) కృష్ణ శర్మ , లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ , టి జి బి రీజినల్ మేనేజర్ ఆశాలత , ఎస్ ఎస్ టి , ఎస్డీవో , (సిఎఫ్ఎల్) ప్రాజెక్ట్ డైరెక్టర్ ,





రాష్ట్ర డైరెక్టర్ అంజనేయులు , అదనపు డీఆర్డిఓ జంగారెడ్డి , డీపీఎం ప్రభాకర్ , ఎంపీడీఓ బొమ్మలరామారం రాజ త్రివిక్రం , ఏపిఎం రమణ నాయక్ , ఎస్బిఐ , డిజిబి బ్రాంచ్ మేనేజర్లు , సిఎఫ్ఎల్ సిబ్బంది,లీడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.